# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# ప్రాంతీయ వార్తలు

తేదీ: 14-04-2025 సమయం : సాయంకాలం 6 గం. 10 ని. లు

## ముఖ్యాంశాలు

- ❖ బలహీన వర్గాల అభివృద్ధితోనే సమాజ పురోగతి సాధ్యపడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.
- ❖ మాజీ సైనికులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని కేంద్రమంత్రి కె. రామ్మోహన్ నాయుడు అన్నారు.
- ❖ అనకాపల్లి జిల్లాలో నిన్న జరిగిన బాణాసంచా తయారీ కేంద్ర ప్రమాదంలో నిప్పురవ్వల కారణంగా పేలుడు సంబవించిందని ఎస్పీ తుహీన్ సిన్హా నిర్ధారించారు.
- ❖ వైఎస్సార్ కడప జిల్లా నడింపల్లి వద్ద ఈరోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు.

=====================

బలహీన వర్గాల అభివృద్ధితోనే సమాజ పురోగతి సాధ్యపడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ముఖ్యమంత్రి ఈరోజు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొని గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రామంలో రోడ్లు, కాలువలు నిర్మాణం చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి విద్యానిధి లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడారు. మార్గదర్శి, బంగారు కుటుంబం లబ్దిదారులతో చంద్రబాబు నాయుడు ముఖాముఖి నిర్వహించారు. అనంతరం సభలో మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల కోసం అంబేద్కర్ కృషి చేశారని చెప్పారు. అణగారిన వర్గాల కోసం ప్రత్యక్ష యుద్ధం చేసిన మహాయోధుడిగా అంబేద్కర్ నిలుస్తారని పేర్కొన్నారు. అంబేద్కర్ మానవ హక్కులకు రాజ్యాంగంలో స్థానం కల్పించారని గుర్తు చేస్తూ...

(వాయిస్ 40 సెకన్లు)

=====================

మాజీ సైనికులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈరోజు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం రూరల్ మండలం రాగోలు పంచాయతీ

రాయిపాడు గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 2.92 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న "సైనిక్ భవన్" కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి కేంద్రమంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సైనిక్ భవన్ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50 శాతం చొప్పున నిధులు అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, శాసన సభ్యులు గొండు శంకర్, సైనిక్ సంక్షేమ సంచాలకులు బ్రిగేడియర్ వెంకటరెడ్డి, జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి ఎ. శైలజ తదితరులు పాల్గొన్నారు.

=====================

మహిళల స్వయం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీ.జీ. భరత్ అన్నారు. కర్నూలులో ఈరోజు ఆస్ట్రేలియాకు చెందిన స్వచ్ఛంద సంస్థ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్స్ (COWE) ఆధ్వర్యంలో మహిళలకు చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పలు రకాల ఆహార పదార్థాలు, కేక్ ల తయారీపై 10 రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న కర్నూలు, పత్తికొండ, ఎమ్మిగనూరు ప్రాంతాల చెందిన మహిళలకు మంత్రి ధ్రువ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు సొంతంగా వ్యాపారం చేసుకోవడానికి ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఉపయోగపడతాయని చెప్పారు.

(వాయిస్ 29 సెకన్లు)

అలాగే నూతన ఆలోచనలతో పనిచేస్తూ... స్వయం సమృద్ధి సాధించడానికి, వ్యాపారంలో అభివృద్ధి చెందడానికి మహిళలకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని చెప్పారు. అనంతరం మహిళలు తయారు చేసిన చిరుదాన్యాల ఉత్పత్తులను మంత్రి భరత్ పరిశీలించారు.

=====================

వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నడింపల్లి వద్ద ఈరోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందగా మరో ఇద్దరు గాయపడ్డారు. తిరుపతి నుండి వస్తున్న స్కార్పియో వాహనం.. ఆర్టీసీ బస్సు, పోలీస్ రక్షక్ వాహనాలను ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో స్కార్పియోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన ఇద్దరిని కడప రిమ్స్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. మృతులను నంద్యాల హౌసింగ్ బోర్డు కాలనీ వాసులుగా అధికారులు గుర్తించారు. ఒంటిమిట్ట, రాజంపేటకు చెందిన పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

విరామం

=====================

స్వేచ్ఛా సమానత్వం కోసం నిరంతరం పరితపించి, పని చేసిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనకాపల్లి పట్టణంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. షెడ్యూల్ కులాల కోసం జిల్లా కేంద్రంలో ఎస్సీ భవనం, విద్యార్థుల కోసం స్టడీ సర్కిల్ ను త్వరలో ఏర్పాటు చేస్తామని చెప్పారు.

ఉండవల్లి నివాసంలో అంబేద్కర్ చిత్రపటానికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నివాళి అర్పించారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సమానత్వం, సమన్యాయం అందించే విధంగా రాజ్యాంగాన్ని అంబేద్కర్ నిర్మించారని చెప్పారు.

తిరుపతి ఆకాశవాణి కేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కేంద్రం సహాయ సంచాలకులు ఎం. సుధాకర్ మోహన్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మహిళా అభ్యుదయం, సాధికారత, కార్మిక సంక్షేమం, విద్యా రంగంలో సంస్కరణలకు అంబేద్కర్ కృషి చేశారని తెలిపారు.

విజయనగరంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేశ నిర్మాణంలో దళితులను భాగస్వాములను చేయాలని డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కోరుకున్నారని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఈరోజు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో అంబేద్కర్ జయంతి సందర్భగా అంబేద్కర్ విగ్రహానికి ఆయన నివాళులు అర్పించారు.

భీమవరంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపశాసనసభాపతి కె. రఘురామకృష్ణం రాజు పాల్గొని గొప్ప రాజనీతిజ్ఞుడిగా అంబేద్కర్ అని అభివర్ణించారు.

మహిళలు, కార్మికుల హక్కుల కోసం అంబేద్కర్ అలుపెరగని పోరాటం చేశారని విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ అన్నారు.

======================

బాణాసంచా తయారీ సమయంలో... నిప్పురవ్వల కారణంగా పేలుడు సంబవించిందని అనకాపల్లి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తుహీన్ సిన్హా స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా కైలాసపట్నంలో జరిగిన పేలుడు ఘటనపై ఈరోజు కోటవురట్ల పోలీస్ స్టేషన్ లో  ఆయన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గాయపడిన క్షతగాత్రులు కోలుకుంటున్నారని తెలిపారు. మృతి చెందిన 8 మంది మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తయిందని చెప్పారు. ఘటనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని, మానవ తప్పిదం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రమాదం నేపథ్యంలో జిల్లా పరిధిలో ఉన్న 21 బాణాసంచా తయారీ కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించి అగ్నిప్రమాద నివారణా చర్యలను పరిశీలిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఫైర్ సేఫ్టీ విభాగం డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ ఘటనా స్థలాన్ని, మరొక బాణాసంచా కేంద్రాన్ని పరిశీలించి పలుసూచనలు అందించారని అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలను తీసుకుంటున్నామని ఎస్పీ వివరించారు.

======================

ఈశాన్య మధ్యప్రదేశ్ దాని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం నుండి దక్షిణ తీరప్రాంత ఒడిశా వరకు ఛత్తీస్‌గఢ్ మీదుగా సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించి ఉందని అమరావతిలో భారత వాతావరణ కేంద్రం తెలిపింది. దిగువ ట్రోపో ఆవరణంలో ఆంధ్రప్రదేశ్, యానంలో ఈశాన్య, ఆగ్నేయ గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారి పేర్కొంటూ...

(వాయిస్ 31 సెకన్లు)

======================
======================